
7లో

## మెస్రం వంశీయుల పాదయాత్ర ప్రారంభం

■ పవిత్ర గంగాజలం సేకరణకు శ్రీకారం ■ ఈనెల 17న హస్తిన మడుగుకు చేరిక
■ 28న గంగాజలంతో నాగోబాకు మహా పూజ ■ తొలి సారి సెల్ ఫోన్ వాడకం నిషేధం


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం । 11 జనవరి 2025 । ■ 10 పేజీలు


■ ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక భేటీ
■ ఆదివాసీ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం
■ ఉద్యోగ, ఉపాధి, రోడ్లు, రవాణా, సాగు, తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
■ అధికారికంగా భీం జయంతి, వర్ధంతి
■ ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా తీర్చిదిద్దాలి
■ అమరులకు ఇందిరమ్మ ఇండ్లు...
■ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
■ గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం
■ అడవి బిడ్డలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా



## ఆదివాసీలపై సీఎం రేవంత్

# వరాల జల్లు





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను సీఎం ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు ఆదేశాలిచ్చారు. కొమురం భీమ్ జయం తి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవా లన్నారు. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని,ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీ గూడేల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు.


లోపలి పేజీల్లో


స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు



## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

■ ఆలయాల్లో భక్తుల సందడి ■ ఉత్తర ద్వారం వద్ద స్వామివారి దర్శనం

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. బోథ్ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఎంపీ నగేష్, బైంసాలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజలు నిర్వహించారు.

శ్రీవారిని దర్శించుకున్న

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సీఎం రేవంత్ రెడ్డికి ప్రసాదం అందజేత



వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగాపండాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలని స్వామి వారిని వేడుకున్నట్లు అయన తెలిపారు. తిరుపతి నుంచి తీసుకొచ్చిన ప్రసాదాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు.

ఆదిలాబాద్ ఎమ్మెల్యే

## భూ బకాసురుడు

- దాదాపు రూ.400కోట్ల భూమిని మింగేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్..
- కంది శ్రీనివాస రెడ్డి సంచలన ఆరోపణలు
- భూ కబ్జా బాధితుల కోసం 7436879999 హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి..



ఆదిలాబాద్‌లో భూ బకాసురుడు ఎవరంటే ఠక్కున ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేరే చెబుతారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాయల్ శంకర్ చేసిన భూ కబ్జాలు భూ బాగోతాన్ని బయట పెట్టారు. ఇవిగో ఆధారాలు అంటూ వాటికి కొన్ని ఆధారాలు మీడియా ముందు చూపించారు. గడిచిన పద మూడు నెలల్లో ఎమ్మెల్యే చేసిన భూ దందా విలువ సుమారు నాలుగు వందల కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. ఆయన డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలను ఎన్నికల అఫిడవిట్‌లో పొందు పరచలేదన్నారు. 3లో

## ఆదివాసీల సంక్షేమమే పోలీసుల ధ్యేయం 2



# మేము ఉన్నాం మీకోసం

■ ఆదివాసీ కుటుంబాలకు పోలీసుల అండ ■ వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం ■ విద్యాతోనే ఏదైనా సాధ్యం ■ ఆదివాసీలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్ధాయిలో ఉండాలి ■ మంచిర్యాల డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు, వంట సామగ్రి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరయ్యారు. వారికి గ్రామస్తులు సంప్రదాయ డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ద్యేయమన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పించి చదివించాలన్నారు. సెలువుల్లో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్‌లకు తప్పక పంపించాలని అప్పుడే వారు మంచిగా చదువుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేరవేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉంటుందన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారని, వారి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

**నిర్మల్ ఎఎస్పీ రాజేష్ మీనా..**

**సారంగాపూర్ మండలం వైకుంఠపూర్‌గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రారంభం**



**సారంగాపూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
సీసీ కెమెరాలతో 90 శాతం నేరాలను తగ్గించవచ్చని ఎఎస్పీ రాజేష్ మీనా అన్నారు. శుక్రవారం మండలంలోని వైకుంఠపూర్ గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సీసీ కెవరాలను నిర్మల్ రూరల్ సీఐ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామస్థులు అంత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్నిటికీ పోలీసులు రక్షణ కల్పించలేరన్నారు. వాటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దాడులు జరగకుండా చూడవచ్చన్నారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిసరాలను పరిశించారు. రికార్డులను పరిశీలించి పోలీసులు విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో స్నేహ పూర్వకంగా వారి సమస్యను తెలుసుకొని సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు బయలుదేరిన భక్తులు

**ఉట్నూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగే మహా కుంభమేళాకు మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, భక్తులు ప్రత్యేక వాహనంలో వెళ్లారు. ఉట్నూర్ నుంచి ప్రారంభమైన యాత్ర ఆదిలాబాద్‌కు చేరుకోగా వారికి స్థానిక గోపాల కృష్ణమఠం వద్ద స్వాగతం పలికారు. సనాతన హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు యాత్రికులకు పండ్లు అందచేశారు. అనంతరం ఆలయంలో పూజలు చేసి యాత్ర ప్రారంభించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, తుకారం మహారాజ్ తదితరులున్నారు.



## మాత, శిశు మరణాల నియంత్రణకు కృషి

**మంచిర్యాల వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్**



**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిలాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్మాన్ సంస్థ ద్వారా ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అర్మాన్ సంస్థకు చెందిన డా. సౌజన్య, డా. అనిల్, ప్రశాంత్ కుమార్, భాస్కర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిలను శక్తివంతం చేయడానికి, ఆరోగ్యవంతమైన పిల్లల ఎదుగుదలకు, మాత శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ పూర్వ రక్త శ్రావణం, మధుమేహం, మూర్ఛ, సి సెక్షన్ చరిత్ర, కామెర్లు, గుండె జబ్బుతో గర్భ ధారణ, గర్భధారణలో ఊపిరి సరిగా అందకపోవడం, క్షయ, జ్వరము, పిండం ఎదుగుదల పరిమితి 20 వారాల ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండా ప్రసవం, గర్భధారణ సమయంలో హెచ్ఐవి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ సమ యంలో బరువు పెరగడం మొదలైన వాటిపై శిక్షణ అందిం చడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కోసం యూనిసెఫ్, అర్మాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా శిక్షణ కరదీపికలను అందించడం జరిగిందని తెలిపా రు. వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాత శిశు మరణాలను నియంత్రించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. కృపాబాయి, ప్రోగ్రాం అధికారులు డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. ప్రసాద్, డా. అనిల్, మాస్ మీడియా అధికారి ఒక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

**పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**బజార్‌హత్నూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మడగుడా గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి రూ. 30 లక్షలతో పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి భూమి పూజ చేసే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎంపీ గోడం నగేష్‌కు, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లకు విద్యార్థులు పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినిలతో ముచ్చటిస్తూ పాఠశాలలో గల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువులో రాణించాలని అన్నారు. అనంతరం భూమి పూజ చేసి పనునులను వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పో రెడ్డి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ రాజారాం, యూత్ అధ్యక్షులు డుబ్బుల చంద్రశేఖర్, నాయకులు చిలుకూరి భూమన్న, కేవల్ సింగ్, దీసి రమణ, నాణెం రమణ, చట్ల గజ్జయ్య, మాడవి ప్రకాష్, అందె ప్రకాష్, విద్యాసాగర కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12న స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 12వ తేదీ ఉదయం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు, క్రీడాకా రులు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను సన్మానించిన మైనార్టీలు



**పొన్కల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జన్నారం మార్కెట్ కమిటీ వైస్ ప్రమాణ స్వీకారం చేసిన మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఫసీఉల్లాని స్థానిక మహమ్మదీయ మసీదులో మైనారిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో అనేక ఉన్నతమైన పదవులు పొంది మంచి పేరు సంపాదించాలన్నారు. ముఖ్యంగా మైనారిటీలను గుర్తించి వైస్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జో పటేల్ కి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మోయుద్దిన్, ఉపాధ్యక్షులు సాబీర్ పాషా, మాజీ ఎంపీటీసీ ఎం డి రియాజుద్దీన్, పిఎసిఎస్ డైరెక్టర్ సాదుపాషా, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఎంఎ రజాక్ , పొనకల్ మాజీ ఉప సర్పంచ్ మోసిన్ షా ఖాన్, రియాసత్ అలీ, సుల్తాన్, ఫసియుద్దీన్, ఎం ఏ రషీద్,ఎస్.కె కాజా మొయినద్దీన్, బషారత్ అలీ,ఎస్.కె ఇమ్రాన్, ఎండి ఆరిఫ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే భూ బకాసురుడు

## దాదాపు 400 కోట్ల భూమిని మింగేసిన ఎమ్మెల్యే - కంది శ్రీనివాస రెడ్డి సంచలన ఆరోపణలు

**ఆదిలాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో భూ బకాసురుడు ఎవరంటే ఠక్కున ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేరే చెబుతారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాయల్ శంకర్ చేసిన భూ కబ్జాలు భూ బాగోతాన్ని బయట పెట్టారు. ఇవిగో ఆధారాలు అంటూ వాటికి కొన్ని ఆధారాలు మీడియా ముందు చూపించారు. గడిచిన పద మూడు నెలల్లో ఎమ్మెల్యే చేసిన భూ దందా విలువ సుమారు నాలుగు వందల కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. ఆయన డైరక్టర్ గా ఉన్న కంపెనీలను ఎన్నికల అఫిడవిట్ లో పొందు పరచ లేదన్నారు. తన పేర స్థిరాస్తులకు సంబంధించి ఫారమ్ 26లో పేర్కొన్న విధంగా భూముల వివరాలు అసలు రెవెన్యూ రికార్డుల్లో లేనే లేవన్నారు. మరికొన్ని ఆయన పేరుతో కాకుండా ఇతరుల పేరుపై ఉన్నాయన్నారు. అంటే అవన్నీ బినామీల పేర్లతో ఉన్నాయా లేదా భవిష్యత్తులో కబ్జా చేసేద్దామనుకొని ముందే



తనవి కాని స్థలాలను తనకు చెందినట్టుగా అఫిడవిట్‌లో చూపించారా అని ప్రశ్నించారు. కొంత మంది భాగస్వాములు అనుచరులతో కలిసి ఆదిలాబాద్‌లో భూ మాఫియా నడిపిస్తున్నాడని ఆరోపించారు. ల్యాండ్ సెటిల్ మెంట్లు చేయడం ఆయనకు వెన్నెతో పెట్టిన విద్య అన్నారు.

పాయల శంకర్ కబ్జాల చరిత్ర ఆ పార్టీ అధిష్టానికి కూడా తెలిసిందని మరోమారు ఆయన ఎమ్మెల్యే కాలేడన్నారు. అందుకే ఈ మిగిలిన నాలుగేళ్లు ఎంత దొరికితే అంత దోచుకుని దాచుకుందామని చూస్తున్నారన్నారు. పాయల్ శంకర్ భూ బాగోతాన్ని అందుకు సంబంధించిన రుజువులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు సమర్పిస్తామని అంతే కాకుండా బీజేపీ అధిష్టానికి కూడా పంపిస్తామన్నారు. ఆయన దోచుకున్న భూములను వెనక్కి తీసుకుంటే 35 వేల మంది పేదలకి ఇంటి సమస్య తీర్చవచ్చన్నారు. ఇన్నాళ్లు తన ఆటలు సాగాయని ఇక ముందు సాగబోవన్నారు. ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని పాయల్ శంకర్ భూ బాధితులు వరుస పెట్టి వస్తున్నారని ఈ ఆధారాలన్ని వాళ్లు ఇచ్చినవే నన్నారు. అందుకే పాయల్ శంకర్ భూకబ్జా బాధితుల కోసం 7436879999 ఒక హెల్ఫ్ లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బాధితులెవరైనా ధైర్యంగా సంప్రదించాలని లేదా వాట్సాప్‌లో సంబంధిత డాక్యుమెంట్స్ పంపించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తాను ఉన్నంత వరకు శంకర్ మాఫియాను అడ్డుకుంటానని అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. ఈ సమావేశంలో మావల ఎంపీపీ దర్శనాల ఏవన్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు బండారి సతీష్, ఆవుల వెంకన్న, యెల్మెల్వార్ రామ్ కుమార్,భూమన్న, దర్శనాల లక్ష్మణ్, ఇమ్రాన్, జాఫర్ అహ్మద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీహరి

**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడియారం శ్రీహరి, కార్యదర్శిగా మహమ్మద్ హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా ఎస్. మొండ య్య, సంయుక్త కార్యదర్శిగా భూముల రామ్మోహన్, కోశాధికారిగా డి. రాజమౌళి, కార్యవర్గ సభ్యులుగా నాగుల గోపాల్, కళావతి, ప్రసాదరావు, ఇంతియాజ్ అహ్మద్‌ను ఎన్నుకున్నారు.



# పూజ గదిలో దీపం అంటుకొని ఇల్లు దగ్ధం

**చెన్నూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో పండుగ పూట విషాదం నెలకొంది. పట్టణంలోని బడా హనుమాన్ ఆలయ సమీపంలో నివాసముంటున్న సద్దనపు శ్రీనివాస్ ఇల్లు దగ్ధమైంది. బాధితుని వివరాల ప్రకారం పూజ గదిలో దీపం వెలిగించి బయటికి వెళ్లడంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఇల్లు దగ్ధమైనట్లు ఆయన తెలిపారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఆస్తి నష్టం జరగడంతో బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తాం

**తలమడుగు, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శంకర్ కు కిరణ షాపు కోసం ఐటీడీఏ ద్వారా మంజూరైన ట్రైకార్ లోన్ రూ. 2, 00, 000 చెక్కును ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ప్రజా సమస్యలు, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# ధర రాకపోవడంతో వేలం పాట వాయిదా

**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ముద్గల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ ఉద్యానవనంలో ఉన్న వెదురు కర్రలను (ప్రభుత్వ మోడల్ బాంబూ ఫారం) శుక్రవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు . అయితే ఈ వేలం పాటలో ఆయా జిల్లాలనుండి పలువురు వ్యాపారులు పాల్గొన్నారు . అనుకున్నంత ధర రాక పోవడంతో ఈ వే లం పాట వాయిదా వేసినట్లు జిల్లా ఉధ్యాన వన అధికారి బి .వి రమణ తెలిపారు. మరల వేలం వేసే తేదీని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎవినయ్ బాబు,తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ శివకుమార్, పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సంద్యా నాయక్,ఎఓ రచన,బైంసా అర్టికల్చర్ ఆపిసర్ జావిద్ పాషా,బీట్ ఆఫీసర్ కృష్ణ, వివిధ జిల్లాల నుండి వెదురు కొనుగోలుదారులు పాల్గొన్నారు.




# మిషన్ భగీరథ నీటి కోసం రాస్తారోకో



**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని న్యూ ముద్గల్ గ్రామంలో బాసర– బైంసా రహదారిపై శుక్రవారం గ్రామస్తులు మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవటంను నిరసిస్తూ రాస్తారోకో చేశారు. వారం రోజుల నుంచి నీళ్ళు అందక ఇబ్బందులు పడుతున్నమని వారు ఆరోపించారు. ఈ విషయం సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. సుమారు 20 నిమిషాల పాటు రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సిఐ మల్లేష్ ,ఎస్సై సంజువ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించారు..వెంటనే ఎంపీడీవో శివ కుమార్ కు ఫోన్ చేయడంతో ఎంపిడివో సంఘటన స్థలంకు చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడారు. రెండు రోజులలో నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సమస్య సద్దు మనిగింది. రాస్తా రోకో చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్రాక్టీస్ పుస్తకాలను పంపిణీ చేశారు. 1978- 79 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. మండల విద్యాధికారి రమణా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి. సాయిరెడ్డి, ఏ. సునంద విడిసి కార్యదర్శి మోహన్ రెడ్డి, గ్రామస్తులు సుభాష్ రెడ్డి, సురుగుల రాఘవులు, శ్యామ్ రావు,స్వరాజ్,ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయికి ఎంపికైన ఎలక్ట్రానిక్ హమ్మర్ పరికరం

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ రాజ్యస్తరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఎన్ ఎం ఐ ఎన్ ఎస్ క్యాంపస్ లోని ఎస్ వి కె ఎం పాఠశాలలో ఈనెల 7 వతేది నుండి 9 వతేదీ వరకు నిర్వహించిన .జ కొమరం భీం ఆసిఫాబాద్ నుండి రాష్ట్రస్థాయిలో 30 ప్రాజెక్టులు పాల్గొనగా జిల్లాకేంద్రంలోని ఆసిఫాబాద్ హై స్కూల్ విద్యార్థి సుమిత్ సోలంకి రూపొందించిన ఎలక్ట్రానిక్ హమ్మర్, వ్యవసాయ పనులకు ఉపయోగించే పరికరాలను సులభంగా రూపొందించడానికి ఉపయోగపడుతుంది. ఈ పరికరాన్ని ఉపయోగించడం వలన కమ్మరికి తక్కువ సమయంలో వ్యవసాయ పరికరాలను తయారు చేస్తారు .ఈ పరికరం ద్వారా సాధారణంగా తయారు చేసే పరికరాల కన్నా 6 నుండి 10 పరికరాలు ఎక్కువగా తయారు చేయవచ్చు విద్యార్జి కి గైడ్ గా పాఠశాల ప్రిన్సిపాల్ గుడినరేందర్ కుమార్ గైడ్ టీచరుగా వ్యవహరించినారు. విద్యార్థికి స్థానిక శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్ లు సర్టిఫికెట్ మరియు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ కరస్పాండెంట్ తాటి పెల్లి సునీతలు అభినందించారు.



# కళల ప్రాశస్త్యాన్ని ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలి





**మాజీ మంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, కళల ప్రాశస్త్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాటి విశిష్టతను భావి తరాలకు తెలియచేయల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పట్టణంలోని శ్రీ గోపాల కృష్ణ విద్యా మందిర్ లో నిర్వహిస్తున్న మంథనం ఒక సంకల్పం ఆధ్వర్యంలో జడ కొప్పులాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం రాత్రి జరిపిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ లు జరిపి ప్రారంభించారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన జడకోప్పులాట కార్యక్రమాన్ని వీక్షించి వారితో కలిసి సరదాగా ఆడుతూ తన చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు కార్యక్రమం కొనసాగగా కళాకారులను, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లా డుతూ.. మంతనం ఒక సంకల్పం కళ సాంస్కృతిక వేదిక ద్వారా అంతరించిపోతున్న కళలకు జీవం పోసేలా కార్యక్ర మాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో జడ కొప్పులాటకు ఎంతో ప్రాధా న్యం ఉండేదని, ఇలాంటి ఆటలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించ డం సంతోషకరమని అన్నారు. చలికాలంలో గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జడ కొప్పులాట గ్రామస్తుల మధ్య ఐక్యమత్యాన్ని పెంచడమే కాకుండా శారీరక దృఢత్వం పెంచేందుకు సైతం దోహదం చేస్తుందన్నారు. సామజిక మాధ్యమాల వినియోగం పెరిగిపోయిన ప్రస్తుత రోజుల్లో సంప్రదాయాలను మరవకుండా వాటి ప్రాధాన్యతను తెలుసుకోవాలని తెలిపారు. ఇందుకు తన వంతుగా పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిషీకాంత్ దేశ్ పాండే, అల్లూరి సంజీవరెడ్డి, కుపాటి మనోహర్, సతీష్, శ్రీపాద పాల్గొన్నారు.



## రేపు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో
# విద్యార్థులకు ముగ్గుల పోటీలు

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్క కృష్ణమూర్తిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

**శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ముగ్గులు పోటీలు....**

జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాలికలకు రంగవళ్లుల పోటీలు, బాలురకు పతంగుల పోటీలు నిర్వహించారు. రంగవళ్లల పోటీల్లో 52 మంది బాలికలు పాల్గొని వారు వేసిన ముగ్గులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల మాతృమండల సభ్యులు కాంద్రె దుర్గ, కల్లూరి వైష్ణవి, కట్కూరి స్వాతి,పల్లెర్ల అఖల, కమిటీ సభ్యులు మధూకర్, గుర్రాల హరిప్రియ, పాఠశాల హితైషుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ మండల
# అధ్యక్షుడిగా తుకారం సెడ్మకి



**కెరమెరి, జనవరి 10 (ప్రభాత సమాచారం)** బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడుగా తుకారం సెడ్మకి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షుడి ఎన్నికను ప్రక టించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సెడ్మాకి తుకా రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తుకారం మాట్లాడుతూ మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో బాగంగా మండల అధ్యక్ష పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే. లక్ష్యంగా పని చేస్తానన్నారు. క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలను పార్టీ అధిష్ఠానం గుర్తిస్తుందని అన్నారు.

# రామాలయంలో ప్రత్యేక పూజలు

**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ముథోల్ మండలంలోని ఆష్టా గ్రామంలోని శ్రీ రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని హారతిలో వినాయకుడికి దర్శనం చేయడంతో భక్తుల కోరికలు తీరుతాయని విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సునీల్ స్వామి, ప్రసాద్ స్వామి, విశ్వకర్మ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి

**మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు**



**కాగజ్‌నగర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ ఇంచార్జి జిల్లా జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కె.కె క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతీ ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, అదే విధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోప్షన్ సభ్యులు సిద్దిక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, చింతగూడ గ్రామ ఎక్స్ ఎంపిటిసి నికూరె నాగేందర్, నాయకులు కలీం, గోవిందుల రాజు, దుంద్ర వెంకన్న, హైమద్, రావుల శ్యాంసుందర్, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# త్వరలో దిందా వాగుపై వంతెన నిర్మాణం

**ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్**



**చింతలమానేపల్లి, జనవరి 10 (ప్రభాత సమాచారం)** దిందా-కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగుపై త్వరలోనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల చిరకాల వాంఛ అయిన వంతెన నిర్మాణాన్ని త్వరలోనే చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు గణపతి, విశ్వనాథ్, నానయ్య, అర్షద్ హుస్సేన్, శ్రీవర్ధన్, లింగయ్య, మహేష్, సురేష్, ప్రసాద్, శంకర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంపల్లి, లోనవెల్లి, సిర్పూర్(టి) జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థు లకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పాఠశాల సమస్యలను ఉపాధ్యా యులు ఆయన దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నా రు. తొలిసారిగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్సీని సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు గణపతి, తులసీరాం, అబ్దుల్ అకీల్, సోహెల్ అహ్మద్, సలీం, మమ్ము, ముత్తగిర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ డిక్లరేషన్
# హామీలు నెరవేర్చాలి

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో ఐదు హామీలను నెరవేర్చాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ ఏవో మధుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని, నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని పలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన చేస్తున్నదని, దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతదని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ కొమురం భీం జిల్లా అధ్యక్షులు టికనంద్,కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఉన్నారు.

# 5 రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద తాత్కాలికంగా పత్తి కొనుగోలను నిలిపివేస్తున్నట్లు సీసీఐ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు సాధారణ సెలవులు, భోగి, సంక్రాంతితో పాటు కనుమ పండుగ సంధర్భంగా సీసీఐ పత్తి కొనుగులు కేంద్రాలు (జిన్నింగ్ మిల్లుల్లో) తాత్కాలికంగా కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని రైతులు గమనించాలన్నారు.



## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

**మందమర్రి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారమేష్ పేర్కొన్నారు. శుక్ర వారం ఆదిల్‌పేట గ్రామంలో ఇంటింటికి పోస్టర్లను అం టించి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ. 12 వేలు ప్రకటించడం రైతులను మోసం చేయడ మేనన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. నాయకులు వేల్పుల రవి, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, రాజ్‌కుమార్, సోదరి పున్నం, ఫిరోజ్, రాములు, వాలా రవీందర్ రావు, రాజలింగు, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి



**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత, కుప్తి, మందాకిని ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని వామపక్ష ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మంచి ర్యాలలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పి మర్చిపోయారన్నారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గోవర్ధన్, శ్రీనివాస్, ప్రతాప్, రామ య్య, కలీందర్‌కాన్, బాబన్న, లాల్‌కుమార్, జయరావు, గోపినాథ్, రాజేశం, రంజిత్, తిరుపతి, దేవరాజ్, దేవన్న, పాల్గొన్నారు.

## పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రాథమిక పాశాల ప్రత్యేక క్యాలెండర్ 2025 నుపాఠశాల ప్రత్యేక క్యాలెండర్ ముంద్రించడం అభినందనీయమని కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో పాఠశాల క్యాలెండర్ ఆవిష్కణ, సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ భట్టుపల్లి పాఠశాలలో పాఠశాలకు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్‌ను ముంద్రించడం జిల్లాలో ప్రప్రథమమని అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మండల విద్యాధికారినీ శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనురాధ, టియూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శాంతికుమార్, సీనియర్ ఉపాధ్యాయులు టి. నాగేశ్వర్రావు, ఉపాధ్యాయులు పెరుగు విశాల్, సత్యనారాయణ, పుష్పలత, రాజేష్, ఎఐపిసి చైర్మన్ మల్లీశ్వరి పాల్గొన్నారు.




## గంజాయి అక్రమ రవాణలో ఇద్దరి అరెస్ట్



**మంచిర్యాల (బెల్లంపల్లి), జనవరి 10 (ప్రభాత సమాచారం)**
కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వవరి చర్చి ఎదురుగా చెట్ల పొదల్లో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 140 గ్రాముల గంజాయిని పట్టుకు న్నారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ కుమార్ తెలిపిన వీరుల ప్రకారం ఇవాళ 9 గంటల సమయంలో మందమర్రి ఎస్ ఐ రాజశేఖర్ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తున్నారు. కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కల్వరి చర్చి ఎదురుగా ఉన్న టేకుచెట్లలో మందమర్రికి చెందిన షహని సందీప్, ఉన్నిపవన్ పట్టుబడ్డారు. నిందితులను విచారించగా నిషే ధించబడ్డ గంజాయిని కల్వరి చర్చి ఎదురుగా ఉన్న టేకు చెట్ల క్రింద బల్లార్షా నుండి నిషేధించబడ్డ గంజాయి తీసు కువచ్చి అమ్ముతున్నారు. నిందితుల నుంచి రూ.3500 విలువైన 140గ్రాముల గంజాయి,ఒక పల్సర్ బైక్ ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కాసిపేట పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 01/2025, ప్రకారం కేసు నమోదు కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## రమేష్ బిదురి దిష్టిబొమ్మ దహనం



**ఉట్నూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
ఢిల్లీలో ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం యువజన కాంకాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లో రమేష్ బిదురి దిష్టి బొమ్మను దహనం చేసారు. ఖానాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అత్రం రాహుల్ దేవ్, ఉప అధ్యక్షులు పరమేశ్వర్ రావ్, ఉట్నూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, దుట రాజేశ్వర్, ఎర్దండి సుశీల్ కుమార్, కలిం, భీమన్న, గంగేశ్, అశోక్, భాస్కర్, సల్మాన్ రాజ్, కైలాష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన





**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకార గూడ లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షీ టీమ్స్, గంజాయి నివారణపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమం భాగంగా ఎస్ఐ విజయ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని, తల్లితండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలుపాలన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ విజయ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందేర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేకపూజలను నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో పూజలను నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మినారాయణ స్వామి ఆలయంలో సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిం చారు. వేద పండితుడు మహేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. బెజ్జూరు మండలంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను జరుపుకున్నారు. మండలకేంద్రంలోని రంగనాయక ఆలయంలో భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు.



## శిక్షణా శిబిరాన్ని విజయవంతం చేయండి



**ఇంద్రవెల్లి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రామ్నేర్ సైనిక శిక్షణ శిబిరంను విజయవంతం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శిబిరానికి సంబందించిన గోడపత్రులను విడుదల చేశారు. ప్రతి ఏడాది ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని అశోక బుద్ధ విహార్ ప్రాంగణంలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శ్రా మ్నేర్ శిబిరం మరియు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 17 నుండి 26వరకు ఈ శ్రామ్నేర్, శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ట్రేనింగ్ ఆఫీసర్ విక్రం కాంబ్లె, భీం అర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్ వాగ్ సందీప్, మండల అధ్యక్షుడు ఉత్తం సూర్యవంశీ, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కాంరాజ్ వాగ్మారే, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జహిర్, షేక్ సూఫీయాన్ పాల్గొన్నారు.

## ఆరుగురి మృతికి కారణమైన వ్యక్తికి జైలుశిక్ష

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మద్యం సేవించి నిర్లక్ష్యపూరితంగా ఆటో డ్రైవింగ్ చేస్తూ ఆరుగురి మరణానికి కారణమైన కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ అడిషనల్ జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆసిఫాబాద్ కోర్ట్ న్యాయ మూర్తి జకుల అనంత లక్ష్మి శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం కెరిమెరి మండలానికి చెందిన మోహర్లే రామచందర్ 10.08. 2017న తన ఆటోలో కెరమేరి మండలానికి చెందిన పదిమంది పిల్లలను వాంకిడి మండలంలోని సరండి గ్రామంలో ప్రతిఏటా జరిగే భవాని జాతరకు వచ్చి తిరి గి ఇంటికి వెళ్తున్న క్రమంలో బెండారా గ్రామ సమీ పంలో బ్రిడ్జి మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని చూడకుండా ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడ్డ మిగతా వారిని ఆసుపత్రికి తరలిం చగా మార్గ మధ్యలో మరో ముగ్గురు చనిపోయారు, మద్యం తాగి నిర్లక్ష్య పూరితంగా డ్రైవింగ్ కారణంగా ఆరుగురు చనిపో యారని అతని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుప రగా నేరం రుజువు కావడంతో కోర్టు 6 నెలల జైలు శిక్షతో పాటు 1500 రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చింది, ఈ కేసులో నిందితుడకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అభినందించారు.

## భార్య పుట్టింటికి.. వెళ్లిందని భర్త బలవన్మరణం

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌక్ కాలనీలో కాలేరి శేఖర్ (34) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం శేఖర్ కూ లి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరుగు తుండడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం ఇం ట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని చనిపో యాడు. మృతుడి తండ్రి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేర కు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎలక్ట్రానిక్ షాపులో అగ్నిప్రమాదం

**కుభీర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
కుబీర్ మండల కేంద్రంలోని అన్నపూర్ణ డిజిటల్ అండ్ ఎలక్ట్రానిక్ షాప్‌లో రాత్రికి అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదం తీవ్రతకు భవనం ప్లాస్టరింగ్ సైతం పెచ్చులు, పెచ్చులుగా, ఊడిపడింది. విలువైన టీవీలు, ఫ్రిడ్జ్, ఇతరత్ర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలి బూడిద య్యాయి. షాక్ సర్క్యూట్ వల్లనే వల్లనే ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. భైంసా నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది. ప్రమాదానికి కార ణాలు, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

## పాత కక్షలతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**బెల్లంపల్లి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఓ బస్తీలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. శుక్రవారం ఇరువర్గాలు ఒకరు ఒకరు కొట్టుకున్నారు. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై మహేం దర్ తెలిపిన వివ రాలు ప్రకారం.. రైల్వే రడగాంబాల బస్తీలో ఫర్హానా, తన కొడుకు ముజ్జు, అల్లు డు అన్వర్, మొయిన్, ముక్బూర్, కాల్టెక్స్ ఏరియాకు చెందిన, సలీం, జమీల్, సుభాష్‌నగర్‌కు చెందిన సల్మాన్ మధ్య పాతకక్షలు ఉన్నాయి. ఇరువర్గాలు పాత కక్షలు మ నసులో ఉంచుకొని ఒకరినొకరు కర్రలు, బండ లతో కొట్టుకున్నారు. ఇరు వర్గాల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమంగా పశువుల తరలింపు



**వాంకిడి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు వాహనాలను శుక్రవారం తెల్లవారుజామున వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు పశువులను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మండలంలోని టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేసి రెండు బులెరో వాహనాలను పట్టుకొని 25 పశువులను స్వాధీనం వ్యాపారి వికాస్, జట్స్ మొంటూ, సలీం ఖురేషీ, షేక్ అస్లం, సులేమాన్, ఆసిఫ్, ఆరు గురిపై కేసు నమోదు చేసి, పశువులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించారు.

# చెరువుల మరమ్మతుపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న చెరువులకు మరమ్మతులు చేపట్టి, రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం తానూర్ మండ లంలోని బెల్ తరోడ్ గ్రామంలో 47 లక్షల రూపాయలు నిధులతో చెరువు మరమ్మత్తు నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. చెరువులు దెబ్బతిన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ప్రభుత్వం దశలవారీగా నిధులు మంజూరు చేస్తుంద న్నారు. సిరాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యా యని, అదేవిధంగా తానూర్ మండలంలో హిప్నెల్లి చెరువు మరమ్మతుకు కోటి రూపాయల నిధులు అవసరమవుతా యని, వచ్చే జూన్ వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**పొన్నల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు ముందస్తు ముగ్గుల పోటీల కార్యక్రమాలను నిర్వహించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతి సంవ త్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వ హించడం జరుగుతుందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలి పారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల రంగవల్లులతో ముగ్గులు వేసి బహుమతులను గెలు చుకుంటున్నారు. ప్రత్యేకంగా తిమ్మాపూర్ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వ హించి బహుమతి ప్రధానం చేశారు. కలమడుగు వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపల్ అమరగొండ సతీష్ గౌడ్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.



# ముక్కోటి ఏకాదశి ఏకాదశి పూజలు



**పొన్నల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం రామాలయం పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లోని స్వామి, అమ్మవార్లను వేద పండితులు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో ఉన్న ఉత్తర ద్వారాల గుండా భక్తులు దేవాలయాల్లో స్వామివార్లను దర్శించుకున్నారు.

### కనులపండువగా ఏకాదశి..

జన్నారం మండలంలోని రాంపూర్ గ్రా మంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ముక్కోటి ఏకాదశి పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఏకాదశి సందర్భంగా స్వామివారికి పల్లకీ సేవను నిర్వహించి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. స్వామి వారు రంగనాథ స్వామి రూపంలో శ్రీదేవి భూదేవి సమేతంగా దర్శనం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకొని భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఆలయ పూజారి నవీన్ స్వామి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## టియుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిర్యాణి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ తిర్యాని శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డైరీ, క్యాలెండర్ ను తిర్యాని తహశీల్దార్ సూర్యప్రకాష్ రావు చేతుల మీదుగా ఆవిష్క రించారు.అనంతరం టి యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్య క్షులు గేడం జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని, పెడింగ్ కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలన్నారు,సీఆర్ టి, సమగ్ర శిక్షణ కాం ట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను మాన వత దృకపథంతో వీలైనంత త్వరగా పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భరత్, టీయూటీఎఫ్ మండల అధ్యక్షులు కొట్నాక ప్రవీణ్ కుమార్, సభ్యులు ,దేవుషా, నగేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
అల్పాహారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం సిర్పూర్ (టీ) మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యా ర్థులతో కలిసి ఆయన అల్పాహారం సేవించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా ఉండేందుకు అల్పాహారం, సెక్స్ అందిస్తు న్నట్లు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అనంతరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్థానిక వేంకటే శ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**సిర్పూర్ (టి), జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిర్పూర్ మండలం మధ్యాహ్న భోజనం ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు ఎర్రకాంత అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను సిర్పూర్ (టీ) కి వచ్చిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ దృష్టికి తీసుకె ళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు రాక, అప్పులు చేసి పిల్లలకు వంటలు చేస్తున్నారని అన్నారు. మార్కెట్లో కోడిగుడ్డు ధర రూ. 8/- ఉంటే ప్రభుత్వం రూ. 5/- మాత్రమే ఇస్తుందని,దీనివల్ల అప్పులు చేయ వలసి వస్తుందన్నారు. జూన్ నుంచి పెండింగ్లో ఉన్న బిల్లును విడుదల చేయాలని లేని పక్షంలో ఈనెల 15వతేదీ నుంచి ఉద్యమం చేపడతామని అన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు 'ఇందిరమ్మ మహిళా శక్తి పథకం' ద్వారా ఉచిత కుట్టి మిషన్లు అందిస్తున్నారని ఆదిలాబాద్ డీఎండబ్ల్యూఓ రాజలింగు తెలిపారు. అర్హులైన క్రిస్టియన్ మైనార్టీ మహిళలు ఆన్లైన్ tgobmms. cgg. gov. in ద్వారా ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు ధ్రువపత్రాలను జతచేసి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

**నిర్మల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ మాట్లాడుతూ. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఫిబ్రవరి 7న వేల డప్పులు, లక్ష గొంతుకలు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అప్పటిలోపు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు.

## 11న ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**మంచిర్యాల, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ ఒక తెలిపారు. వేడుకలకు ప్రజలు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**వాంకిడి, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్ లో చికిత్స పొందుతూ వాంకిడి మండల కేంద్రా నికి చెందిన ఇటన్కార్ సుభాష్ 32. శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. గత మంగళవారం గోయగాం గ్రామ సమీపంలో బైక్ పై వెళ్తున్న సుభాష్ ను మహారాష్ట్ర కు చెందిన కారు ఢీకొనడంతో తీవ్ర గ్రామలైన అతన్ని ఆసిఫా బాద్ ప్రభుత్వ అసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. శుక్రవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ పేర్కొన్నారు.







## గంగాజలం సేకరణకు

# మెస్రం వంశీయుల పయనం

■ మురాడి వద్ద సమావేశమైన మెస్రం వంశీయులు ■ సాంప్రదాయ పద్ధతిలో పూజలు ■ ఆచార సాంప్రదాయాలకు పెద్ద పీఠ..

■ తొలి సారి సెల్ ఫోన్ వాడకం నిషేధం ■ గ్రామ పొలిమేర వరకు సంప్రదాయ పద్ధతిలో సాగనంపిన మెస్రం వంశీయులు









ఇంద్రవెల్లి, జనవరి 10 (ప్రభాత సమాచారం)
ఇంద్రవెల్లి మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం కెస్లా పూర్ నాగోబా జాతర ఈనెల 28న మహా పూజతో జాత ర ప్రారంభం కానుంది. ఈ మేరకు మహా పూజకు కావల సిన పవిత్రమైన గంగాజల సేకరణకు మెస్రం వంశీయులు శుక్రవారం సాయంత్రం బయలు దేరారు. అంతకుముందు వివిధ ప్రాంతాల నుండి మెస్రం వంశీయులు మురాడి వద్ద చేరుకొని సమావేశమయ్యారు. అనంతరం మురాడి వద్ద భద్రపరచిన గంగజాల ఝరిని బయటికీ తీశారు. ఆలయ ప్రాంగణంలో తెల్లని వస్త్రంపై ఝారిని పెట్టి సంప్రదాయ ప్రకారం పురుషులు మహిళలు పూజలు చేశారు. గంగా జలం తీసుకొచ్చే ఝరినీ కొడ్డి గూడ గ్రామానికి చెందిన కటొడ కుమారుడి దేవ్ రావ్ వీపుపై తెల్ల వస్త్రంతో కట్టారు. గంగాజలం సేకరణ కోసం కాలనడకన వెళుతున్న కటోడతో పాటు 192మంది మెస్రం వంశీయులు బయలు దేరారు. గ్రామ పొలిమేర వరకు గ్రామస్తులు సంప్రదాయ ప్రకారం సాగనంపారు.

### ఆచార సాంప్రదాయాలకు పెద్ద పీఠ..

ఈ సారి గంగా జలం కోసం పయనించే మెస్రం వంశీయులు ఆచార సంప్రదాయాలను పాటించాలని సూచించారు. ఎలాంటి సెల్ ఫోన్ వాడకూడదని, తెల్ల దోతీని మాత్రమే ధరించాలన్నారు. బడి పిల్లలకు కుటుంబీకులు తమ వెంట తీసుకుని రాకూడని ఏక గ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం నాడు ఇంద్రవెల్లి మండలం భట్టగూడ నుంచి బయలు దేరి రాత్రి బస చేస్తారు. 11.1.2025 శనివారం నాడు వడగావ్ లో బసచేసి, 12.1.2025 ఆదివారం రోజున ఉట్నూర్ మండలం సాలేవాడలో బస చేస్తారు. 13.1.2025 సోమవారం నాడు ఉట్నూర్ మండలంలోని ధర్మ గూడ ముకాం చేసి, 14.1.2025 మంగళ వారం నాడు ఉట్నూర్ మండలంలో కొత్తాగూడలో బస, 15.1.2025 బుధవారం కడెం మండలంలోని ఉడుం పూర్‌లో బస, 16.1.2025 గురువారం జన్నారం మండలంలోని మల్లాపూర్‌లో బస, 17.1.2025 శుక్రవారం నాడు జన్నారం మండలంలోని జన్నారం మండలంలోని గోదావరిలో హస్తినమడుగుకు చేరుకుంటారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి పవిత్ర గంగాజలాన్ని సేకరిస్తారు. తిరుగు ప్రయాణంలో 18.1.2025 శని వారం నాడు ఆయన ఉట్నూర్ లో బస చేస్తారు. 19.1.2025 ఆదివారం నాడు నర్సాపూర్ లో బసచేస్తారు. అనంతరం చివరి రోజు ఇంద్రవెల్లి మండలం దోడందలో బసచేస్తారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెం కట్ రావ్ పటేల్,చిన్ను పటేల్,కటోడ కోసే రావ్, జంగు పటేల్, ఆనంద్ రావ్, తుకారాం, నాగ్ నాథ్, శేఖర్ బాబు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.









1 హార్లీ డేవిడ్ సన్
సీవీఓ లిమిటెడ్, 1923 సీసీ
రూ.51 లక్షలు

# జాలీగా.. రైడ్

## నయా బైక్స్.. స్టన్నింగ్ లుక్స్

## కుర్రాళ్ల గుండెల్లో కేకపుట్టిస్తున్న లగ్జరీ బైక్స్

**అత్యంత ఖరీదైన ఈ బైక్‌లు** రోడ్లపై హుందాగా దూసుకెళ్తుంటే.. కుర్రకారు మనసు కకావికలం కావాల్సిందే. తమకూ అలాంటి బైక్ ఉండాలని కోరుకునే ఔత్సాహికులకు కొదవుండదు. ఒక కంపెనీకి చెందిన బైక్‌లను వాడుతున్న కస్టమర్లు ఒక బృందంగా ఏర్పడి వారాంతాల్లో సుదూర ప్రాంతాలకు గుంపుగా ట్రిప్ వెళ్లే దృశ్యాలు రోడ్లపై ఇప్పుడు సాధారణమయ్యాయి. ఈ ట్రెండ్ విస్తరిస్తూ.. ఒక్కో నగరం పేరున క్లబ్‌లు కూడా పుట్టుకొస్తున్నాయి. క్లబ్ సభ్యుల అడ్వెంచర్ టూర్లు, మనసు చెదిరే మోడళ్లు, కుర్రకారు ఆసక్తి.. ఏదైతేనేం! ఇప్పుడు దేశంలో హార్లీ డేవిడ్ సన్, బీఎండబ్ల్యూ, ట్రెంప్, హెూండా, ఇండియన్ మోటార్ సైకిల్‌కు చెందిన 1000సీసీ ఆపై సామర్థ్యం ఉన్న లగ్జరీ బైక్‌ల హవా నడుస్తోంది.



5 హార్లీ డేవిడ్ సన్
రోడ్ గ్లైడ్ స్పెషల్, 1868 సీసీ
రూ.35 లక్షలు



2 ఇండియన్ మోటార్ సైకిల్
రోడ్ మాస్టర్
1890 సీసీ
రూ.42 లక్షలు



6 హార్లీ డేవిడ్ సన్
స్ట్రీట్ గ్లైడ్ స్పెషల్, 1868 సీసీ
రూ.31 లక్షలు



9 హెూండా
గోల్డ్ వింగ్, 1833 సీసీ
రూ.29 లక్షలు

### దేశంలో టాప్ 10 లగ్జరీ బైక్స్ ఇవే..

ఇండియాలో బైకులకు క్రేజ్ రోజురోజుకు పెరుగుతోంది. ఖరీదైన బైకులకు మంచి మార్కెట్ ఉంది. లక్షల రూపాయల విలువ చేసే బైకులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. కుర్రకారు అయితే క్యాష్ కంటే బైక్ డిజైన్, పవర్‌కే ప్రిఫరెన్స్ ఇస్తూ హై ఎండ్ బైకులు కొనేందుకు సై అంటున్నారు. దేశంలో చాలా మంది ప్రయాణసాధనం ద్విచక్రవాహనమే. కమ్యూటర్ బైక్స్ మాత్రమే కాకుండా ఇప్పుడిప్పుడే రఫ్ గా ఉండే స్పోర్ట్స్, ప్రీమియం మోటార్ సైకిళ్లపైనా ఆసక్తి చూపిస్తున్నారు వాహనప్రియులు.



3 ఇండియన్ మోటార్ సైకిల్
ఛాలెంజర్ లిమిటెడ్
1768 సీసీ
రూ.40 లక్షలు



8 బీఎండబ్ల్యూకె
1600 బి, 1649 సీసీ
రూ.29 లక్షలు



4 ఇండియన్ మోటార్ సైకిల్
చీఫ్టెన్ లిమిటెడ్
1890 సీసీ
రూ.39లక్షలు



7 బీఎండబ్ల్యూకె
1600 జీటీఎల్, 1649 సీసీ
రూ.29 లక్షలు



10 ట్రైంఫ్
రాకెట్ 3, 2488 సీసీ
రూ.18 లక్షలు

# బాలకృష్ణతో నటించడం అదృష్టం



'ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

## బాలయ్యకు తగ్గని క్రేజ్

### గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరిమిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.





## గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై హైకోర్టు అసంతృప్తి

గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

# కనిపించని నాలుగో సింహం..

### 50 ఏళ్ల ప్రస్థానం

సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు.

కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్‌ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకు గాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్-టీవీ 9 అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్.







## మరోసారి ప్రేక్షకుల ముందుకు ..

లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడిరచారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు.



## బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడిరది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి.

## మరోసారి జతకట్టనున్న సీతారామం జంట

మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి తనయుడు ఇండస్ట్రీలో దూసుకుపోతున్నాడు. దుల్కర్ సల్మాన్‌కి తెలుగు ఇండస్ట్రీ బాగా అచ్చివచ్చింది. తెలుగులో తను సినిమా చేశాడంతే కచ్చితంగా హిట్టే అన్న సెంటిమెంట్ ఏర్పడింది. మహానటి, సీతారామం తర్వాత గతేడాది విడుదల అయిన లక్కీ భాస్కర్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ అయింది. చిన్నగా తెలుగులో తన మార్కెట్ పెంచుకుంటూ ఇక్కడ స్టార్ హీరోలకు పోటీ ఇస్తున్నాడు దుల్కర్ సల్మాన్. ప్రజెంట్ దుల్కర్ సల్మాన్ పవన్ సాధినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ సాయి పల్లవిను తీసుకుంటున్నారని తెలుస్తోంది. ఐతే దుల్కర్ తో మృణాల్ సూపర్ హిట్ జోడీ అనిపించుకుంది. సీతారామం సినిమా కథ కథనాలతో పాటు దుల్కర్, మృణాల్ జంట ఆకట్టుకుంది. అందుకే మళ్లీ ఆ కాంబోలో ఒక సినిమా చూడాలని అభిమానులు కోరుతున్నారు. మృణాల్ కూడా తెలుగులో మూడు సినిమాలు చేయగా రెండు సినిమాలు సూపర్ హిట్ అందుకున్నాయి. ప్రస్తుతం ముద్దుగుమ్మ అడివి శేష్ తో డెకాయిట్ అనే సినిమా చేస్తుంది. ఐతే దుల్కర్ సల్మాన్, మృణాల్ కలిసి నటిస్తే చూడాలని వారి అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆకాశంలో ఒక తార సినిమాలో సాయి పల్లవిని తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఐతే సాయి పల్లవి వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఒకవేళ ఆమె కాదు అంటే నెక్స్ట్ ఆప్షన్‌గా మృణాల్‌ని తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. ఆల్రెడీ హిట్టు కొట్టిన జంట కాబట్టి ఈ జోడీని చూసేందుకు ఆడియన్స్ కూడా ఎగ్జైటింగ్‌గా ఉంటారు.

# ఆదివాసీలపై సీఎం రేవంత్ వరాల జల్లు

- ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో భేటీ
- ఆదివాసీ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ఆదేశం
- ఉద్యోగ, ఉపాధి, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి, సాగునీటి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
- అధికారికంగా కుమ్రం భీం జయంతి, వర్ధంతి వేడుకలు
- ఐటీడీఏ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు
- ఇందిర జలప్రభ ద్వారా వ్యవసాయ భూములకు ఉచితంగా బోర్లు, సోలార్ పంపుసెట్లు
- గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం
- ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్
- అడవి బిడ్డలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా




**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను సీఎం ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు ఆదేశాలిచ్చారు. కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని,ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నామన్నారు. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు.అలాగే ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వివరించారు ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు.ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని ఆదేశాలు జారిచేసారు . ఇప్పటికే మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలన్నారు . కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సమావేశంలో మంత్రి ధనసరి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఆదివాసీ సంఘాల నేతలు మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, గోడం గణేష్, మేస్రం మనోహర్, మర్స్ కోల తిరుపతి, టేకం భాస్కర్, సర్మేడి జుగున్క దేవు, కొడప హన్నుపటేల్, ఆడ అమృతరావు, మేస్రం మోతీరాం, ఆత్రం సుగుణ, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ప్రొఫెసర్ అప్క నాగేశ్వర రావు, ప్రొఫెసర్ రాజేందర్, సిడం కిశోర్, సిడం జగ్ను, ఆత్రం లక్ష్మణ్, సోయం భీంరావు , సిడం అర్జు , బుర్సా పోచయ్య , మేస్రం గంగారాం తో పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.









## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంక టేశ్వర స్వామిని దర్శించుకొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగాపండాలని, నియోజక వర్గం అభివృద్ధి చెందాలనిస్వామి వారిని వేడుకొ న్నట్లు అయన తెలిపారు. తిరుపతి నుంచి తీసుకొచ్చిన ప్రసాదాన్ని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.



## సీఎం సమావేశంలో పాల్గొన్న ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కలెక్టర్లు






**నిర్మల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల అమలుపై చర్చించారు. పథకాల అమలులో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సభల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



**ఆదిలాబాద్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. బోథ్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఎంపీ నగేష్ బైంసా పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రణాళికతో చదవాలి : డీఐఈవో జాదవ్ పరశురాం

**ముథోల్, జనవరి 10 (ప్రభాత సమాచారం)**
వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయం వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని డీఐఈ వో జాదవ్ పరశురాం సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో అధ్యాపకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. సిలబస్, ప్రయోగ పరీక్షలకు సన్నద్ధతపై ఆరా తీశారు. ఈసారి ప్రయోగ పరీక్షల గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్కు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, అర్థం చేసుకుని పరీక్షలు రాయాలని తెలిపారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్, అధ్యాపకులు విఠల్, వెంకటేశ్వర్, ప్రమీళరాణి, శ్రీనివాస్, నవీన్, చిన్నయ్య, మహేందర్, సాయినాధ్, హరీశ్ ఉన్నారు.

